క్లుప్తంగా

పందిళ్లపల్లి విద్యార్థికి ప్రధాని ప్రశంసలు

వేటపాలెం: పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి చదువుతున్న కొనంకి భార్గవ్‌కు దేశ ప్రధాని నరేంద్రమోదీ నుంచి ప్రశంసలు లభించాయి. ఈ మేరకు పీఎంవో నుంచి ప్రశంస పత్రం గురువారం పోస్ట్ ద్వారా పాఠశాలకు చేరింది. చంద్రయాన్–3 విజయవంతం అయిన సందర్భంగా ప్రధాని దేశ వ్యాప్తంగా విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పది ప్రశ్నలు సంధించారు. వీటికి విద్యార్థి సమయ స్ఫూర్తి తో సమాధానం పంపించారు. వీటిని పరిశీలించిన ప్రధాని భార్గవ్ నీలాంటి యువకులే దేశానికి కావాలి.. క్రమశిక్షణతో చదువుకుని సమాజాన్ని వెలుగులతో నింపాలి అంటూ అభినందించారు. ప్రధాని నుంచి వచ్చిన ఈ పత్రాన్ని హెచ్‌ఎం భట్టిప్రోలు వెంకటేశ్వర్ర రావు విద్యార్థికి అందజేశారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

అద్దంకి రూరల్: అద్దంకిలోని కేఆర్కే డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేసేదుకు ఆసక్తి కలిగిన వారినుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వీ.మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్‌లు బోధించేందుకు అధ్యాపకులు అవసరమన్నారు. పైన తెలిపిన సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన వారు. ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని కోరారు.

బండారు తీరు మారకుంటే బుద్ధి చెప్తాం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మహిళా నాయకులు

పర్చూరు (కారంచేడు): మంత్రి ఆర్‌కే రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నాయకుడు బండారు సత్యన్నారాయణపై వైఎస్సార్ సీపీ మహిళా నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బండారు తీరు మార్చుకోకుంటే, ఆ నోటిని అదుపులో పెట్టుకోకుంటే తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం అవరణలో విలేకర్లతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గోరంట్ల శివ కుమారి మాట్లాడుతు బండారు కారుకూతలు కూసే సమయంలో వారి ఇంట్లో కూడా మహిళలున్నారనే విషయాన్ని మరవద్దన్నారు. ఆడవారిని అవమానించేలా బండారు మాట్లాడి చాలా తప్పు చేశారన్నారు. మళ్లీ ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే ఇంటికి వచ్చి మరీ బుద్ధి చెప్పాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో గర్నెపూడి సర్పంచ్ బిరుదు నాగేంద్రం, మహిళా నాయకులు తులసి నాగమణి, కాల్వ ఆమని, ఎస్ సత్యవతి, కూరాకుల ఇస్సాకు, గాదె సురేష్, రాంబాబు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజాపై టీడీపీ నేత బండారు సత్యనారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల అనిల్, కంపా అరుణ్, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, పార్టీ నాయకులు కోడూరి ప్రసాద్‌రెడ్డి, షేక్ సుభాని, అప్పల శ్రీనివాసరెడ్డి, బండారు జ్వాలా, పార్టీ మహిళా నాయకులు వెంకటేశ్వరమ్మ, బండారు శివపార్వతి, విజయలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగానికి ఎంపికైన ప్రియకీర్తనకు సత్కారం


ఉద్యోగానికి ఎంపికైన ప్రియకీర్తనను సత్కరిస్తున్న ప్రతినిధులు

చీరాల రూరల్: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2023న విడుదల చేసిన ఉద్యోగుల జాబితాలో గ్రూప్–1 గెజిటెడ్ ర్యాంకు సాధించి (డీఎస్పీ హోదా) సీఐఎస్‌ఎఫ్‌లో అసిస్టెంట్ కమాండెంట్ ఉద్యోగం పొందిన చీరాలకు చెందిన కూరపాటి ప్రియకీర్తనను ఆమె తండ్రి సాల్మన్‌ను చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్‌ఆర్‌అండ్‌పిఎం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించిన సభ్యులు ఆమెను మనసారా దీవించి అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణలు మాట్లాడారు. కార్యక్రమంలో ఇస్తర్ల సుభాషిణి, మద్దు వెంకట సుబ్బారావు, చారుగుళ్ల ప్రసాద్, షేక్ దరియా సాహేబ్, వెంకట స్వామి, దేగల తిరుపతిరావు, శీరాం రమేష్, చింతా రమేష్, వంగర పూర్ణ, దండా నారాయణ, తన్నీరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజల వద్దకే వైద్య శిబిరాలు
- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి
- పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జులు కృష్ణచైతన్య, ఆమంచి, వెంకటేష్


వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం, వెంకటేష్


చక్రాయపాలెలో సురక్ష కార్డును అందిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణ చైతన్య


పాపాయిపాలెం శిబిరంలో బీపీ చెక్ చెయించుకుంటున్న వెంకటేష్

చీరాల/వేటపాలెం: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రజల వద్దకే ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. గురువారం పట్టణంలోని మరియమ్మపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను పలకరించి వారితో మాట్లాడారు. రిజిస్ట్రేషన్ల విభాగం, రక్త నమూనాలు సేకరించే కౌంటర్, హెల్ప్ డెస్క్, ల్యాబ్ విభాగాలను ఆయన పరిశీలించారు. ఒక్కొక్క కౌంటర్ వద్ద ప్రజలకు అందుతున్న సేవలను, వైద్య పరీక్షల వివరాలపై ఆరా తీశారు. నిరుపేదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రజల వద్దకే పరిపాలన వ్యవస్థ వస్తుందన్నారు. పేదలకు రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం అందించడానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పెద్ద జబ్బులు ఉంటే అలాంటి వారిని పెద్ద హాస్పిటల్స్‌కు తరలించి ఉచిత వైద్యం ప్రభుత్వమే అందిస్తుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా, డెంగీ ఇతర పరీక్షలను చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, పట్టణ–1 అధ్యక్షుడు కోంద్రు బాబ్జి, వార్డు కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, బత్తుల అనిల్, కంపా అరుణ్, మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, మల్లెల లలిత, గోలి జగదీష్, కో–ఆప్షన్ మెంబర్ షేక్ కబీర్, అప్పల శ్రీనివాసరెడ్డి, కోలా శివ, మల్లి రామకృష్ణ, షేక్ మహిముద్, తలకాయల సుధీర్, జంగా ప్రేమ్, వాసిమల్ల రత్నం, బి.అనిల్, సచివాలయం, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

☛ చీరాల మండలంలోని గవినివారిపాలెం–2 సచివాలయం పరిధి, వేటపాలెం మండలం పాపాయిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, తహశీల్దార్ జి.ప్రభాకరరావు, ఎంపీడీఓ నేతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు పార్వతి, ఏపీఎం సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ శ్రీదేవి, చీరాల మండల జేసీఎస్ ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, గవిని సాంబయ్య, గవిని కోటేశ్వరరావు, గవిని ప్రసాద్, దబ్బకూటి శ్రీను, పిట్టు నాగరాజు, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి భరోసా జగనన్న సురక్ష..

అద్దంకి/అద్దంకి రూరల్/మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ: ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష పథకమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని చక్రాయపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న సురక్ష క్యాంపుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా సురక్ష హెల్త్ కార్డులను అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అందరికీ ఆరోగ్యం గురించి భయపడాల్సిన పనే ఉండదన్నారు. తమ ఆరోగ్య విషయాలను హెల్త్ సిబ్బంది తెలియజేస్తారని, వైద్యశిబిరాలతో ఉన్న రుగ్మతలను గుర్తించడంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఈ పథకాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

☛ జే.పంగులూరు మండల పరిధిలోని రేణింగవరం గ్రామంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణచైతన్య ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామాంజినేయులు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☛ కొరిశపాడు మండలంలోని రావినూతల సచివాలయం–2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొని మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు కే.శశికళ, అనీష్ 291 మందికి వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ విజయవీణ, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే సురక్ష లక్ష్యం..

ఇంకొల్లు (చినగంజాం)/మార్టూరు/యద్దనపూడి/కారంచేడు: సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని వైద్యులు పేర్కొన్నారు. ఇంకొల్లు మండలంలోని ఇడుపులపాడు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 422 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసినట్లు ఎంపీడీవో రాజ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేష్‌బాబు, సర్పంచ్ బండారు సుమతి, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ సజన్ విజయన్, డాక్టర్ అంజలీ, డాక్టర్ రాజేష్‌లు, కార్యదర్శి శేషగిరిరావు, సీహెచ్‌ఓ కోటేశ్వరరావు, పీహెచ్‌ఎన్ సహస్ర, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

☛ యద్దనపూడి మండలంలోని పోలూరు గ్రామంలో జేఏఎస్ వైద్యశిబిరాన్ని ఎంపీడీవో కృష్ణకుమారి పర్యవేక్షించారు.. శిబిరంలో మెత్తం 435 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సుభాషిణి, సుమన్‌రెడ్డి, అఖిల, హరికృష్ణ, ఏఎన్‌ఎమ్‌లు, ఆశాలు పాల్గొన్నారు.

☛ మండల కేంద్రమైన మార్టూరు ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిమొరంలో 276 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీ నితిన్, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, డాక్టర్ శ్రావ్య, అభిజ్ఞ, విష్ణువర్ధన్‌రెడ్డి, నిహారిక, రేష్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

☛ ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నామని జెడ్పీ అడిషనల్ సీఈఓ ఎస్. హనుమంతురావు అన్నారు. చినగంజాం పీహెచ్‌సీ పరిధిలోని మున్నంవారిపాలెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయ్‌భాస్కర్, పి.సాయిశ్రీచరణ్, కె. షణ్ముకశ్రీ, జి. రవిప్రకాష్, 104 డీఈవో పాదిలి రాఘువ, సర్పంచ్ నల్లమోతు పద్మావతి, ఉపసర్పంచ్ బేతాలు మునిరత్నం, పంచాయతి కార్యదర్శి కె. సునీత, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

☛ పర్చూరు మండలంలోని వీరన్నపాలెంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయమ్మ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహారాన్ని రుచి చూసి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ, చెరుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మైథిలీ, సిబ్బంది పాల్గొన్నారు.


చక్రాయపాలెంలో హాజరైన ప్రజలు


రేణింగవరం సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య


రావినూతలలో కార్యక్రమానికి హాజరైన ప్రజలు


మున్నంవారిపాలెంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది


ఇడుపులపాడులో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ అంజలి


పోలూరులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


మార్టూరులో వైద్య శిబిరంలో పాల్గొన్న సిబ్బంది, ప్రజలు


వీరన్నపాలెంలో పోషకాహారాన్ని రుచిచూస్తున్న డీఎంహెచ్‌ఓ విజయమ్మ

జగనన్న కాలనీల్లో వసతుల కల్పనకు చర్యలు

- ఎమ్మెల్యే కరణం

వేటపాలెం: నూతనంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. మండల పరిధిలోని బచ్చులవారిపాలెం రోడ్డు నూతన లే అవుట్‌లో నిర్మాణంలో జగనన్న కాలనీని ఎమ్మెల్యే గురువారం సందర్శించారు. కాలనీలో ప్రతి ఇంటికి మంచి నీటి సౌకర్యం కోసం రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కోసం స్థలం పరిశీలలించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో కాలనీని ప్రారంభింస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్ చంద్ర, ఏఈ రామ్ కుమార్, సెక్రటరీ శివలీల ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం

కిడ్నీ రోగికి రోటరీ సాయం


ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న రోటరీ సభ్యులు

చీరాల అర్బన్: కిడ్నీ బాధితుడికి రోటరీ క్లబ్ సభ్యులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. రోటరీ క్లబ్ చీరాల ఆధ్వర్యంలో రామకృష్ణాపురానికి చెందిన పరమటూరి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి ఆర్థికంగా సహకారం అందించేందుకు రోటరీ ఆధ్వర్యంలో రూ.15 వేలు అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు, పివి తులసీరామ్, రాఘవరావు, మువ్వల వెంకటరమణారావు, ఎం.వి రామారావు, కిరణ్‌కుమార్, శంకరరెడ్డి, లక్ష్మీప్రతాప్, బాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సురేష్, యజ్ఞనారాయణ, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

- నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణమోహన్


మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

కారంచేడు: రాష్ట్రంలోని ప్రతి ప్రాంత పేద ప్రజల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపుతున్న ఘనత మన జననేత, సీఎం జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమైందని చీరాల మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గురువారం ఉదయం ఆయన మండల కేంద్రం కారంచేడులో దగ్గుబాటి రామానాయుడు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 'మళ్లీ జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మంచి చేకూరేలా గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపుతున్న కారణంగా రాష్ట్ర ప్రజలు మళ్లీ జగనన్నే సీఎంగా కావాలని కోరుకుంటున్నారన్నారు. మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకొనే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రత్యర్థులు రాష్ట్రంలో ఎన్ని కుట్రలు పన్నినా, ప్రజల హృదయాల్లో జగనన్న నిలచిపోయారన్నారు. ఎంత మంది ఎన్ని రకాలుగా ప్రలోభపెట్టాలని చూసినా మళ్లీ మన జననేతకే పట్టం కట్టుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్ అహ్మద్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొర్రపాటి అనీల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ పాపారావు, గుమ్మడి రాంమ్మోహనరావు, చల్లా సుబ్బారెడ్డి, గర్నెపూడి ప్రసాదు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు, వలంటీర్లు, గృహ సారథులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలందరి సంక్షేమమే వైఎస్సార్ సీపీ లక్ష్యం

- నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: ప్రజలందరి సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గురువారం రాత్రి చీరాల పట్టణంలోని 2వ వార్డులోని శృంగారపేట సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో వెంకటేష్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో అర్హులైన ప్రజలందరికి కులం, మతం, పార్టీ బేధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. అనంతరం వార్డులోని ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి ప్రభుత్వం అన్నీవర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పట్టణ1, 2 అధ్యక్షులు కోంద్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, 2వ వార్డు ఇన్‌చార్జి సూర్యవర్ధనరాజు, యాతం మేరిబాబు, సునీల్, బిళ్లా రవి, కోంద్రు ప్రతాప్, అమర్తలూరి అశోక్, బి.ప్రసాద్, కంకణాల రంగయ్య, కె.శ్రీను, నక్క సుధీర్, కౌన్సిలర్లు గోలి జగదీష్, మల్లెల లలిత, మించాల సాంబశివరావు, పార్టీ నాయకులు కోలా శివ, షేక్ మహిమున్, షేక్ రియాజ్, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, తలకాయల సుధీర్, షేక్ సుభాని, జంగా ప్రేమ్, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.


వార్డులో మహిళలతో మాట్లాడుతున్న వెంకటేష్

నాయకుల మృతి పార్టీకి తీరని లోటు


సుబ్బారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బత్తుల, భద్రారెడ్డిలు


కారంచేడులో శ్రీకాంత్‌ను పరామర్శిస్తున్న ఆమంచి

నూతలపాడు (కారంచేడు): పార్టీలో కీలకంగా పనిచేసిన నాయకుడి మృతి పార్టీకి తీరని లోటని ఏపీ మార్కెటింగ్, కోఆపరేటివ్ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం వైఎస్సార్ సీపీ నాయకుడు, రాష్ట్ర రైతు సంఘం నాయకుడు వల్లభరెడ్డి సుబ్బారెడ్డి దశ దిన ఖర్మను గురువారం నూతలపాడులో నిర్వహించారు. ఈసందర్భంగా బత్తుల హాజరైన సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుబ్బారెడ్డి పార్టీకి అందించిన సేవలను గుర్తు చేశారు. పార్టీ రాష్ట్ర నాయకులు వైవీ బద్రారెడ్డి, ఉద్యానశాఖ సలహాదారులు ప్రభాకరరెడ్డి, వ్యవసాయశాఖ కమిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ పోలూరి శివారెడ్డి, గోగినేని బుల్లెబ్బాయి, భవనం రాజగోపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌కు ఆమంచి పరామర్శ..

కారంచేడు: కారంచేడు మండల జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్‌ను మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పరామర్శించారు. ఇటీవల శ్రీకాంత్ తండ్రి యార్లగడ్డ సుబ్బారావు మృతిచెందారు. విషయం తెలిసిన ఆమంచి శ్రీకాంత్ ఇంటికి వెళ్లి సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పోతిన సుబ్బారావు, యార్లగడ్డ పాపారావు, జువ్వా శివరాంప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు గంగరాజు, కొర్రపాటి అనీల్‌లు ఉన్నారు.

నేడు కారంచేడుకు కలెక్టర్

కారంచేడు: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం చోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని శుక్రవారం కారంచేడులో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డీ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన కారంచేడు దగ్గుబాటి రామానాయుడు కల్యాణ మండపంలో ఉదయం 10.30 గంటల నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా హాజరవుతారన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు కూడా కార్యక్రమానికి హాజరవుతారని, మండలంలోని అన్ని శాఖల అధికారులు కూడా తప్పకుండా పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆమె కోరారు.

జగనన్న పాలనలో పేదలకు ఆర్థిక భరోసా

- గడప గడపలో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా కల్పించి ఆదర్శ సీఎంగా జగనన్న నిలిచారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైస్సార్ సీపీ ఇన్‌చార్జి కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా గురువారం వైదన సచివాలయ పరిధిలోని చవిటిమాదిగపల్లె, వెంకటేశ్వర కాలనీల్లో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌లు అందించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ పలు రాష్ట్రాల సీఎంలకు జగనన్న మార్గదర్శకుడయ్యారన్నారు. చవిటిమాదిగపల్లెలో విద్యుత్ పోల్స్ జీర్ణావస్థతో కూలేదశకు చేరాయని, మంచినీటి బోర్లు పనిచెయ్యటం లేదని, సైడు కాలువలు లేక మురుగు ముందుకు కదలటం లేదని కాలనీ వాసులు నాగుబాబు ముసలయ్య, వీరయ్య, ప్రేమ్‌కుమార్, చైతన్య దృష్టికి తెచ్చారు. సమస్యలను పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, సర్పంచ్ మేడా జయలక్ష్మీ, ఎంపీటీసీ నక్కా పార్వతి, స్థానిక నేతలు మేడా శివదుర్గా, బొమ్మిశెట్టి బ్రహ్మయ్య, చింతల శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు గాలం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటా తిరుగుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య